# Job Drive Conducted On 01.07.2021

## Job Drive Report









A.L. Seminar Hall



## జాబ్ మేళాలో 52 మంది ఎంపిక

**కొత్తూరు (అనకాపల్లి) :** అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో గురువారం అచ్యుతాపురానికి చెందిన టీజే కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. వివిధ ప్రాంతాలకు చెందిన 120 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరవగా.. 52 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కంపెనీ సహాయ మేనేజర్ డి. రవివర్మ తెలిపారు.

విశాఖపట్నం వార్త

2/5

## జాబ్ మేళాలో 52మంది ఎంపిక

అనకాపల్లి రూరల్, జూలై 1, ప్రభాతవార్త



స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 52మంది ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. జయబాబు తెలిపారు. అచ్యుతాపురంకు చెందిన టి. జై కంపెనీ నిర్వహించిన జాబ్ మేళాలో 120 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని, వీరిని కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ డి. రవివర్మ బృందం ఇంటర్వ్యూలు చేసారని తెలిపారు. కళాశాలలో చదువుతున్న డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఇది మంచి అవకాశమని అన్నారు. టీజై కంపెనీ ఏఎంఏఎల్ కళాశాలను జాబ్ మేళాకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి. హరిబాబు, జెకెసీ కోఆర్డినేటర్ పీవీ సుధాకర్, సూపరెంటెండెంట్ అనురాధ, ఎన్‌సీసీ అధికారులు జగదీష్, మూర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాయుడు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంఏల్ కళాశాలలో జాబ్ మేళా



**అనకాపల్లి, న్యూస్‌లీడర్, జూలై 1 :** స్థానిక ఏఎంఏల్ కళాశాలలో టీజే కంపెనీ, అచ్యుతాపురం కంపెనీ వారు కళాశాల ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వారిని కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ (హెచ్.ఆర్) డి.రవివర్మ బృందం కంపెనీ యొక్క ఆశయాలు, లక్ష్యాలను అభ్యర్థులకు వివరించి, కంపెనీ యొక్క ఉత్తర్వులు, మార్కెటింగ్, కంపెనీలో వర్క్ ఏవిదంగా ఉంటుంది అనే విషయాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇది మన కళాశాలలో చదువుచున్న డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంచి అవకాశంగా అభివర్ణించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిబాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా టేజీ కంపెనీవారు జాబ్ మేళా నిర్వహించటానికి మా కళాశాలను ఎంపిక చేసుకోవటం కళాశాల పాలకవర్గం తరపున, సిబ్బంది తరపున ధన్యవాదాలు తెలియజేసారు. అభ్యర్థులు ఈ జాబ్‌మేళాలో సెలక్ట్ అయ్యి ఉద్యోగ అవకాశాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో జే.కే.ఈ.కో-ఆర్డినేటర్ డాక్టర్ పీ.వీ.సుధాకర్, సూపరెండెంట్ అనూరాధ, ఎన్.సీ.సీ అధికారులు జగదీష్, మూర్తి, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ నాయుడు, అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.